

## ఎందరో మహానుభావులు!

సత్యం శంకరమంచి

# బాచిగాడి బూచి కథలు

తుమ్మల్లో కీచురాళ్ళు మోగుతున్నాయి. చిమ్మ చీకటి దట్టంగా చుట్టుకొని ఉంది. కుప్పకావలా కోసంవచ్చిన బాచిగాడు, పోలిగాడు చలిగాలికి తట్టుకోలేక కంబళ్ళు చెవులమీదకి కప్పుకుని ముడుచుకు కూర్చున్నారు. దూరంగా గట్టుమీద చింతచెట్టు దెయ్యంలా కనిపిస్తోంది.

బాచిగాడికి నిద్ర కూరుకొస్తోంది. పోలిగాడు "ఊహూహూ"...అంటూ చలికి వణుకుతూ బాచిగాడి వైపు చూశాడు. బాచిగాడు నిద్రలో కొంచెం ముందుకు తూలాడు "ఏందిరా!" అంటూ బాచిగాడివీపు ఛెళ్ళున చరిచాడు. పోలిగాడు బాచిగాడు ఉలిక్కిపడి లేచి "లేదయ్యా...నిదర..." అంటూగొణిగాడు.

పోలిగాడు పుల్లయగారి పెదపాలేరు. పోలిగాడు బాచిగాడిని "ఏరా!" అని పిలుస్తాడు. బాచిగాడు తిరిగి పోలిగాడిని అలా పిలవలేదు. ఇద్దరూ పాలేళ్ళయినా పోలిగాడిది ఒకస్థాయి. పోలిగాడికి వ్యవసాయం బాగా తెలుసు వాడు అరకదున్నే పాలేరు. బాచిగాడు కసువూడ్చే పాలేరు. పోలిగాడిని మాట్లాడుకునేప్పుడుముప్పూట్లా అన్నంపెట్టిసంవత్సరానికి బట్టా, నాలుగొందల రొఖ్ఖం అనుకున్నారు. బాచిగాణ్ణి ఉంచుకునేప్పుడు మాటలు లేవు. మొన్న పండక్కి పోలిగాడికి రెండు బనీన్లు కుట్టిచ్చారు. బాచిగాడికి పుల్లయ్యగారు పాతచొక్కా బహుమానంగా యిచ్చాడు. అంచేత పోలిగాడు 'ఒరేయ్! బాచిగా' అని పిలిస్తే సమాధానంగా బాచిగాడు. "ఏందయ్యాపోలయ్యా" అంటాడు. బాచిగాడుఆసామి పుల్లయ్యగారిని 'దొరా!' అని సంబోధిస్తే, పోలిగాడు "బాబూ" అంటాడు. ఈ తేడా ఏమిటో బాచిగాడికి అర్థంకాలేదు.

ఒకసారి అన్నానికి కూర్చున్నప్పుడు పోలిగాడు బాచిగాణ్ణి పిల్చి మంచినీళ్ళు పట్రారా అన్నాడు. ఏదో తోటివాడు కదా అని తెచ్చియిచ్చాడు. రెండో రోజు అలాగే కూర్చుని తెమ్మన్నాడు. మూడో రోజు అలవాటై మళ్ళీ తెమ్మన్నాడు. దాంతో పోలిగాడు అన్నానికి కూర్చున్నపుడు బాచిగాడు మంచినీళ్ళు తెచ్చిపెట్టటం ఆచారమైంది. ఒకరోజున మంచినీళ్ళు తెచ్చిపెట్టటం మరచిపోయిన బాచిగాణ్ణి చూసి, పోలిగాడు ఇంతెత్తున లేచి, "ధాం, ధూం" అంటూ అరిచాడు. బాచిగాడు బిక్కచచ్చి మంచినీళ్ళిచ్చి మధనపడ్డాడు. తను యజమాని పుల్లయ్యగారికి, ఇంట్లోవుండే మిగతావాళ్ళకి సేవలు చేయటమే కాకుండా. తనతో పనిచేసే పాలేళ్ళకు కూడా చాకిరి చేయటమేమిటూ అని. అన్నం సగం తిని లేచి వెళ్ళిపోయాడు. తన బ్రతుకింత హీనమైందా, అని కుంగిపోయాడు.

"ఏందిరా! ఆలోచిస్తున్నావ్?" బాచిగాడి వీపు మీద మళ్ళీ దెబ్బమోగింది. బాచిగాడు తేరుకుని "ఊహూహూ ... ఏమిలేదు." అన్నాడు. కంబళిమెడ చుట్టూ కప్పుకుని, చుట్టూకలయ చూశాడు. చీకటి దట్టంగా ఉంది. పైనుంచి ఏవోపిట్టలు, "కీఁ" మని అరుచుకుంటూ వెళ్ళాయి. గడ్డికుప్పలవతల. కలుగుల్లోకి, బయటికి తిరుగుతున్న పందికొక్కుల చప్పుళ్ళు తప్ప మరేమీ వినిపించడంలేదు.

"ఏందిరా! చలేస్తోందా?"పోలిగాడన్నాడు.

"ఆఁ...ఆ" బాచిగాడి సమాధానం.

"అయితే లేచినుంచో!" అన్నాడు పోలిగాడు. విసుక్కుంటూ నుంచున్నాడు బాచిగాడు, "కంబళి వదిలేయ్" అన్నాడు. పోలిగాడు చెప్పినట్టు కంబళి క్రింద పడేసాడు బాచిగాడు.

"కుప్పలచుట్టూ ఒక్క పరుగేసిరా!" అన్నాడు. పోలిగాడు ఆర్డర్‌వేస్తూ బాచిగాడికి మండిపోయింది. "ఊఁ!" అని కసిరాడు పోలిగాడు. బాచిగాడు వెనక్కి తిరిగి కుప్పలవైపు నడవటం మొదలెట్టాడు. "పరుగు" వెనకనుంచి కొరడా దెబ్బలాంటికేక. అంతే, బాచిగాడు వెనక్కి చూడకుండ పరుగెత్తాడు. కుప్పలచుట్టూ పరుగెత్తి, తిరిగొచ్చేసరికి పోలిగాడు పెద్దగా నవ్వుతున్నాడు. బాచిగాడికి నెత్తురు కళ్ళల్లోకి వచ్చింది. రొప్పుతున్న బాచిగాడు కోపంతో బుసలు కక్కుతున్నాడు. పోలిగాడిని అమ్మా. అలి తిద్దామనుకున్నాడు. కాని గొంతులో ఏదో వుండ చుట్టుకు పోయింది. మాట పెకిలిరాదు. తను చెప్పగలిగివుంటే కంబళివిప్పి పరుగెత్తమన్నపుడే "పోరా, పో" అని ఎదిరించేవాడు. తనకాళ్ళు, చేతులు నరనాడులు ఎవరో బంధించారు. కళ్ళింతలావు చేసుకుని కండలు పొంగే కోపం తనలోనే దిగమింగుకుని పోలిగాణ్ణి కిందకి పైకి చూడ్డం తప్ప, ఏంచేయలేక పోయాడు బాచిగాడు.

ఇంకా నవ్వుతూనేవున్న పోలిగాడు "కూర్చోరా వెధవా!" అని బాచిగాడి చెయ్యిలాగి కుదేశాడు. బాచిగాడు ఎలుగుబంటిలా నేలమీద చతికిలపడ్డాడు.

"కోపంవొచ్చిందేంట్రా!" బాచిగాడి వీపుమీద మళ్ళీదెబ్బ.

బాచిగాడు సమాధానం చెప్పలేదు. రొప్పుతూ బుసలు కొడుతూ. పోలిగాడి కళ్ళల్లోకి చూశాడు. పోలిగాడికి తెల్సిపోయింది, బాచిగాడికి కోపవొచ్చిందని!

'ఏందిరా! కోపమెందుకురా! నీకంటే పెద్దోణ్ణి కదా...నీఅన్ననికదా..,'అంటూ బాచిగాడి బుజాలు కుదిలించి దగ్గరకు లాక్కున్నాడు.

దాంతో బాచిగాడి కోపం దిగజారటం మొదలెట్టింది. అప్పటి కప్పుడు కోపం తగ్గినా పోలిగాడి మీదున్న కసి సాంతం పోలేదు. అది లోలోపల ఇంకా మండుతూనే వున్నది.

పోలిగాడు వున్నట్టుండి లేచి "నువ్ మంచోడివిరా! బాచిగా" అని వాడి బుగ్గ ముద్దు పెట్టుకొని కుప్పలవైపె వెళ్ళాడు. బాచిగాడికేమి అర్థం కాలేదు. పోలిగాడు కుప్పవద్దకెళ్ళి గడ్డి మడచి తీసుకొచ్చి తలగడగా పెట్టుకొని కాళ్ళుజాపిపడుకొన్నాడు "నువ్వునాకు తమ్ముడలాటోడివిరా," అన్నాడు పోలిగాడు, ఆ మాటల సందర్భ మేమిటో బాచిగాడికి బోధపడలేదు. ఇంకొంచెంసేపాగి చాల మృదువుగా "ఒరేయ్! బాచిగా కాళ్ళు తెగ పీకుతున్నాయిరా, కొంచెం పట్టు" అన్నాడు, బాచిగాడికి మతిపోయింది. ఆపని చేయాలో చేయకూడదో. తెల్సిందికాదు. క్షణకాలం అలాగే కూర్చున్నాడు.

పోలిగాడు గొంతెత్తి "కాళ్ళుపట్టవేరా! లంజాడి లంకొడకా" అనిఅరిచాడు.

బాచిగాడు చటుక్కున పోలిగాడి కాళ్ళు పిసకటం మొదలెట్టాడు. కోపంగా, గట్టిగా వత్తుతున్నాడు. దీనంగా, అసహాయంగా వత్తుతున్నాడు. ఏడుస్తూ వత్తుతున్నాడు. అసహ్యంచుకొంటూ వత్తుతున్నాడు తనవేళ్ళు, చేతులు, విరిగి పోలేదేమా! అని తనకు తానే కసించుకుంటూ వత్తుతున్నాడు.

పోలిగాడు నిద్రమత్తులో స్వగతంగా మాట్లాడుతున్నాడు. 'నువ్వు మంచోడివిరా, నువ్వు నా తమ్ముడిలాటోడివిరా. లంకొడకా! నీకు అరకదున్నటం నేర్పి పెద్దపాలేర్ని చేస్తారా గట్టిగా వత్తరా... ఇంకొంచెంపైకి, ఇంకొంచెం... గట్టిగా వత్తరా, అమ్మ హాయిగావుందిరా.... ఇందాక కోపవొచ్చిందేంట్రా, ఎందుకురా కోపం అడుక్కుతినే ముండాకొడిక్కి. నే చెప్పినట్టు చేయాల్రా, నా మాటకాదంటే ఎముకల్లోకి సున్నముండదు, నేను పెద్ద పాలేరునిరా. నే నంటే పుల్లయ్యగారికేగురి. ఎవడికోసం చేస్తావురా! నీ బతుక్కి కోపమెందుకురా, చెప్పుకింద తేల్లా వుండాలిరా. నువ్వు మంచోడివిరా... నువ్వు నా తమ్ముడిలాటోడివిరా, కొంచెం వేళ్ళు లాగరా... ఆ... అది......'

తెల్లవార్లూ నిద్రపట్టక జాగరణచేసిన బాచిగాడు

రంగస్థలి

# పాత్ర ప్రదర్శనా పద్ధతులు

వెం. రా.

నాటకంలో ఉండే పాత్రలను ధరించే నటులు పాత్రలను రంగస్థలిపై ప్రదర్శించే టప్పుడు నటించామంటే నటించామన్నట్టుగా కాక, ఆ పాత్రల స్వభావాన్ని ప్రేక్షకులకు అవగతమయ్యేట్టు చేయాల్సిన బాధ్యత వారిపై ఉందికదా. కనుక నటుడు తాను నటించే పాత్రకు న్యాయం కలుగ చేయటానికి ఏంచేయాలి? నటుడు ముందుగా తాను నటించే పాత్రను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ఆ పాత్రను మానసికంగానూ, సాంకేతికంగానూ ఆ నటుడు అర్థం చేసుకోవాలి. దానికి రెండు పద్ధతులున్నాయి. తన ప్రక్క నటులు భావ చిత్రాలను ఎలా ప్రదర్శిస్తున్నదీ అతడు పరిశీలించడం ఒక పద్ధతి. దైనందిన జీవితాన్ని పరిశీలించడం రెండవ పద్ధతి. నటుడు రెండవపద్ధతి అనుసరించడం మంచిదని అనుభవజ్ఞుల సలహా.

## నటుడు - సమాజం

నటుడు సమాజంలో జీవిస్తున్నాడు. సమాజంలో మనిషి అనేక శక్తులమధ్య జీవిస్తున్నాడు. కొన్ని శక్తులతనికి మేలుచేకూరుస్తాయి. కొన్నిశక్తులతనికి హానికలుగచేస్తాయి, అయినప్పటికీ ఆ మనిషి ఎలాగోసర్దుబాటుచేసుకుంటూ సాధ్యమైనంతవరకు సుఖంగ బ్రతకడానికి ప్రయత్నిస్తాడు, అతనికిహాని కరంగా ఉండే శక్తులను పక్కకు నెట్టచూస్తాడు. మనకు లాభదాయకమైనశక్తులతో అతనుకలుసుకుంటాడు. ఆ విధంగా అతడు నిరంతరం ఎక్కువంగా ఉండని శక్తులతో జీవితాంతంవరకు పోరాడుతూనే వుంటాడు.

మానవజీవితంఒడుదుడుకులతోకూడివుండిటుంది ఒకోసారి ఆ ఒడుదుడుకులు గడ్డుగా ఉంటాయి. ఒకోసారి అవి అంతగడ్డుగానూ ఉండక పోవచ్చు అతడు చేసే ప్రతిచిన్నపనికీ ఒకఅర్థం ఉంటుంది.

అయితే ఆ మనిషి చేసేపనులు కేవలం బాహ్యమైనవేనా? అవి కేవలం బాహ్యరూపాన్నే కాక, అంతరంగిక రూపాన్నికూడ కల్గి ఉంటాయి. బాహ్యపరిస్థితులు, అంతరంగిక మార్పులకు దారితీస్తాయి. ఈ విషయాన్ని నటుడు గ్రహించడం చాల అవసరం. అంతరంగిక మార్పులు కొన్ని బాహ్యరూపంలో ప్రదర్శిత మౌతుంటాయి, నేటి నాగరిక మానవుడు తనలుండే ఆలోచన లన్నింటినీ ఒక్కసారే బైటకు ప్రదర్శించడు. కొన్నింటిని అణుచుకుంటాడు. ఈ విధంగా సంఘమానవుని మనస్తత్వం లోతుగా ఉంటుంది. ఈ చిత్రణ రచయిత తన రచనలో ప్రతిబింబంప చేసినపుడు, నటుడు ఆపాత్రకుగల లోతైనస్వభావాన్ని మననం చేసుకోవాలి.

## నటుని బాధ్యత

నటుడింకో విషయాన్ని జ్ఞాపకముంచు కోవాలి. నటుడు రంగస్థలంపై నటించే టప్పుడు, ప్రేక్షకుడు ప్రతిదాన్ని ఊహించలేడు. అన్నీ అతని ఊహకే వదిలి వేస్తే నటన ప్రయోజనం నశ్మైపోతుంది. అట్టినగాన నిజమైన నటన కాజాలదు.

నటుడు, తన పాత్ర ప్రదర్శనద్వారా, ప్రేక్షకునకు భావోద్దీపన కలుగ చేయాలి. అందుకై అతడు ప్రదర్శించే దృశ్యరూపంలో స్పష్టంగా నిరూపితం కావాలి. అలా నిరూపితం ఎలా చేయాలని నటుడు వివిధ మార్గాలను అన్వేషించాలి.

ఒకోసారి రచయిత "ఎంతోవిగ్రహాన్ని" పాటిస్తాడు. పాత్రల చిత్రణలో కాని నటుడు రంగస్థలంపైఅంత నిగ్రహాన్ని పాటించక్కర్లేదంటాడు. సామ్యువల్ సెల్డెన్. అలాచెప్పడంలో ఆయన ఉద్దేశ్యం రచయిత దృష్టిని పరిగణనలోనికి తీసుకోవద్దని కాదు. రచయిత చిత్రించినంత నిగ్రహాన్ని దృశ్యంలో ప్రదర్శిస్తే. ఆ నిగ్రహం ప్రేక్షకులకు అర్థంకాక పోవచ్చు. అందుకని, నటుడు తాను ధరించేపాత్ర అంతరంగిక భావాలు ప్రేక్షకులకు గ్రాహ్యమగు విధంగా ప్రదర్శించాలి.

రంగస్థలిపై నటుడు ప్రదర్శించే ప్రతి చలనమే నాటకీయభావ చిత్రంయొక్క సారం. రంగస్థలంపై కొంత మందినటులు పాత్రలను ప్రదర్శిస్తున్నపుడు, ఒక నటుడుచేసే నటనకు, రెండో నటుడు రియాక్షన్ (ప్రతిచలనం) ప్రదర్శించాలి. అలా ప్రతి చలనాన్ని ప్రదర్శించకుండా, తనమాట లేదో నాలుగు తాను చెప్పేసి, తన మాటయిపోయినదా లేదా అని హావ భావాలను ప్రదర్శించకుండా ఉండడం మనం చూస్తున్నాం. అలా ఉన్నపుడు, ప్రక్క నటునకు ప్రతి చలనం కలుగదు. దాన్నే "రెస్పాన్స్ లేదు" అంటాం. ఇట్లా, యాక్షన్, రియాక్షన్, రెస్పాన్స్ లేకపోతే నటులెంత కష్టపడి నాటకాన్ని ప్రదర్శించినా నాటకం రక్తికట్టదు. ఈ సత్యం తెలుసుకోలేక, నాటక ప్రదర్శనం బాగులేదంటే, ప్రదర్శకులకు కోపం రావడం తాము బాగానే వేశామని సంతృప్తిపడి, ఆత్మవంచన చేసుకోవడం కొంతమందిలో చూస్తాం.

నటుల్లో రెస్పాన్స్ కల్పించనప్పుడు, ప్రేక్షకులనుండి రెస్పాన్స్ ఆశించడం దురాశకాక ఏమౌతుంది? అందువలన ప్రతి నటుడూ, రంగస్థలంపై నున్నప్పుడు దృశ్యానికి తగినట్లుగా హావభావములను ఎప్పుడూ ప్రదర్శిస్తూ వుండాలి. దానినే "మూడ్" మెయిన్‌టెయిన్ చేయడమనికూడా చెప్పవచ్చు.

ఇలాంటి దోషాలు నాటకాలను క్రొత్తగా ప్రదర్శించే నటుల్లో కొట్టవచ్చినట్లు కన్పిస్తుంది. అందువలన కొత్తనటులు పాత్ర ప్రదర్శనలో తీసుకోవలసిన ప్రాథమిక జాగ్రత్తలివి.

నటులు రంగస్థలంపై చలన, ప్రతిచలనాలను ప్రదర్శిస్తూన్నప్పుడు, ప్రేక్షకుడుకూడా వాటి అనుభూతిని పొందగలిగి, అతడూ "రియాక్టు" అవుతాడు (స్పందిస్తాడు) అందువలననాటకప్రదర్శనలో ఔత్సాహికులకు కేవలం ఉత్సాహం ఒకటేచాలదు. వారు తమ ఉత్సాహాన్ని ఒక క్రమపద్ధతిలో, శిక్షణతో, పాత్రలకు న్యాయం చేకూరే విధంగా నటించే పద్ధతిని అవలంభించాలి. అనుభవం సంపాదించాల. ఒక నాటక ప్రదర్శనలో నటుడు ఒకో కొత్త అనుభవం పొందుతుంటాడు. ఆ విషయాన్ని నటుడు ఎప్పుడు మనసులో ఉంచుకోవాలి, ఇంక చిత్తశుద్ధితో నటుడు కృషిచేసినప్పుడు, అతనికృషి సత్ఫలితాన్నిస్తుందనడం నిస్సందేహం.

[సశేషం]

★

---

తెల్లవారుఝామున గుర్రుపెట్టి నిద్రపోతున్న పోలిగాడ్నిచూసి కాంగ్రెసించి ఉమ్మేసి దొంకవేపు నడిచాడు. నడుస్తూ అనుకున్నాడు ... నే చెప్పు కింద తేల్లా వుండాలిట. వాడు సరిగ్గానే చెప్పాడు. వాడు కాలికింద చెప్పు. నన్ను తేలు అన్నాడు. నాకు విషం వుంది. పోలిగాడ్ని, వాడి మనుష్లని పుల్లయ్యగారితోసహా కుట్టగలను, నావిషం నరనరాలకి పాకింది, నరక యాతనలు పెట్టగలను.' కస కస చుట్టనమిలి, కాంగ్రెసించి, ఉమ్మేసి పెద్దగాఅంగలు వేసుకుంటూ ముందుకు నడిచాడు చాచిగాడు.

★